# దేవుని సేవకులైన దూతలు

## Angels God's Servants

ఇయాన్ బుడెన్

**Ian Budden**

**The Christadelphians**
**G.P.O. Box 159,**
**Hyderabad, 500 001, A.P., India**

విషయ సూచిక

దూతలు ---------------------------------------- 1
దేవ దూతల ప్రత్యక్షత ------------------------------ 2
రక్షించు దూతలు ---------------------------------- 8
నాశనముచేయు దూతలు ------------------------- 9
మంచి దూతలు మరియు కీడును కలుగజేయు దూతలా? - 10
వ్యక్తిగత దూతలు? ------------------------------- 13
ముగింపు --------------------------------------- 14
ప్రశ్నలు ---------------------------------------- 15

పరిశుద్ధ గ్రంథంలో దూతలను గురించి 300 సార్లకు పైగా వ్రాయబడింది. అయితే చాలా మందికి వారి గురించి అవగాహన లేదు. దూత అనగానే రెక్కలు కలిగి ధవళవస్త్రాలలో ఎగిరే రూపం స్ఫురణకు వస్తుంది. అయితే ఈ దూతల యొక్క కార్యాలు లేదా పని ఏమిటి అనునది మాత్రం తెలియదు. ఈ దూతలను గురించి అనేక సంగతులను తెలుసుకొనడమే ఈ చిన్న పుస్తకం యొక్క ఉద్దేశ్యం. దేవుని యొక్క ఆశ్చర్యకార్యాలను గురించి, మన జీవితంలో మరియు ప్రపంచములో వాటి నెరవేర్పు గురించి వివరించడం ఈ పత్రిక ఉద్దేశ్యం.

## దూతల ఆరాధన:

### The worship of Angels

వీరి సంగతిని గురించి ఆలోచించేటప్పుడు మనం సమన్వయం కోల్పోకుండా వుండటం చాల అవసరం. దైవ దూతలను గురించి తెలుసుకోవాలన్న ఆసక్తితో మానవులు వీరిగురించి మరియు పరలోకములో వారు చేయు పనుల విధానమును గూర్చి అనేక ఊహా చిత్రాలు నిర్మించుకొనడం మాత్రమేకాక బైబిలు గ్రంథంలో వారి పేర్లు వ్రాయబడకపోయినా వారికి నామాంతరం చేసారు. కొందరైతే తాము దర్శనాల్లో దైవదూతలను చూసినట్లే భ్రాంతి పొందుతారు. అందువలననే పరిశుద్ధ గ్రంథంలో పౌలు ఆది సంఘాన్ని ఈ విషయమై హెచ్చరించాడు.

"అతి వినయాసక్తుడై దేవదూతారాధన యందు ఇచ్ఛకలిగి తాను చూచిన వాటిని గూర్చి గొప్పగా చెప్పుకొనుచు తన శరీర సంబంధమైన మనస్సు వలన ఊరక ఉప్పొంగుచు శిరస్సును హత్తుకొనని వాడెవడును మీ బహుమానమును అపహరింపనీయకుడి" (కొలస్సి 2:18).

పౌలు హెచ్చరించినట్లుగా దేవదూతలను ఆరాధించుట మనకు తగదు. యోహాను ఒక దేవదూత చెప్పిన ఈ విషయాన్ని గ్రంథస్థం చేసాడు

"యోహానను నేను ఈ సంగతులను వినిన వాడను చూచిన వాడను. నేను విని చూచినప్పుడు వాటిని నాకు చూపుచున్న దూత పాదముల యెదుట

నమస్కారము చేయుటకు సాగిలపడగా అతడు - వద్దు సుమీ, నేను నీతోను ప్రవక్తలైన నీ సహోదరులతోను, ఈ గ్రంథమందున్న వాక్యములను గైకొనువారితోను సహదాసుడను. దేవునికే నమస్కారము చేయుమని చెప్పెను" (ప్రకటన 22:8-9)

## దేవుని కార్యమును నెరవేర్చు దూతలు:

**Angels doing God's work**

దేవుని సంకల్పమును బయలుపరచుటలో దేవుని దూతలు ప్రధాన పాత్రవహించారు. ఆయన ప్రణాళికలో భూమిని గూర్చి మరియు మానవ రక్షణ, వంటి ముఖ్య ఘటనలలో దేవుని దూతల పాత్ర మనకు స్పష్టంగా కనిపిస్తుంది. ఉదాహరణకు -

- క్రీస్తు తన గర్భాన జన్మిస్తాడని మరియకు గబ్రియేలు దూత తెలిపాడు (లూకా 1:26-38).
- క్రీస్తు జననాన్ని గొర్రెలకాపరులకు దూతలే తెలియచెప్పారు (లూకా 2:8-14).
- యేసు పునరుత్థాన్ని ప్రజలకు దైవ దూతలే ప్రకటించారు (మత్తయి 28:2-7).
- యేసు ఆరోహణుడై పరమునకు వెళ్ళినపుడు అదేరీతిగా ఆయన తిరిగి వస్తాడని దేవుని దూతలే శిష్యులకు తెలియచేసారు (అపొ. కా. 1:11)

దైవ మానవ సంబంధాలలో క్రీస్తు జననం, పునరుత్థానం, ఆయన రెండవ రాకడ చాలా ముఖ్యమైన ఘట్టాలు. గనుకనే ఈ సంగతులు ప్రకటించడానికి దూతలు ఎన్నుకోబడినారు.

## దేవదూతల ప్రత్యక్షత:

**The Appearance of Angels**

పలు మార్లు మానవ రూపంలోవున్న దేవదూతలు ప్రత్యక్షమైన సంధర్భాలు వున్నాయి. ఆదికాండము 19:5లో ఇద్దరు దేవదూతలు సొదొమకు వెళ్ళిన సంగతి వ్రాయబడింది. ఆ రాత్రి సొదొమ మనుష్యులు లోతును వెలుపలికి

పిలిచి "ఈ రాత్రి నీ యొద్దకు వచ్చిన మనుష్యులు ఎక్కడ?" అని అడిగారు. వారు దూతలను సామాన్య మానవులుగా భావించారని స్పష్టముగా కనబడుచున్నది. అదేవిధంగా...

"ఆతిథ్యము చేయ మరువకుడి దాని వలన కొందరు ఎరుగకయే దేవ దూతలకు ఆతిథ్యము చేసిరి" అని వ్రాయబడింది. (హెబ్రీ 13:1).

వారు మానవులవలె ఉన్నారని పై విషయం రూఢిపరుస్తుంది. అదేవిధంగా దానియేలు స్నేహితులు అగ్నిగుండములో పడవేయబడినపుడు దేవుని దూత వారిని రక్షించాడు. నెబుకద్నెజరు "నేను నలుగురు మనుష్యులు అగ్నిలో సంచరించుట చూచుచున్నాను అని చెప్పాడు. నాల్గవ వాని రూపము దేవదూతలరూపమును పోలినదని" సహితం రాజు చెప్పాడు. (దానియేలు 3:25).

పైన చెప్పబడిన సంధర్భములో వలె, పలుమార్లు దేవదూతలు మానవులవలె ప్రత్యక్షమైనారు. అయితే వారు ప్రత్యేకత కలిగినవారై ప్రకాశమానమైన ముఖవర్చస్సు, వస్త్రములు కలిగివున్నారు.

ఉదాహరణకు యేసు పునరుత్థానుడైనప్పుడు ఒకదూత ఈ విధంగా ప్రత్యక్షమైనాడు. "ఆ దూత స్వరూపము మెరుపువలెనుండెను. అతని వస్త్రము హిమమంత తెల్లగా ఉండెను" (మత్తయి 28:2-3).

అయితే ప్రకాశమానమైన ఈ రూపం కేవలం దూతలకు మాత్రమే పరిమితం కాదు. ఉదాహరణకు మోషే గురించి వాక్యంలో ఈ విధంగా వ్రాయబడింది.

"ఆయున అతనితో మాటలాడుచున్నపుడు తన ముఖచర్మము ప్రకాశించిన సంగతి మోషేకు తెలిసియుండలేదు" (నిర్గమ 34:29). క్రొత్తనిబంధనలో స్తెఫెను ప్రభువును దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడై యుండుట చూచాడు. అతను మాటలాడుచుండగా అతని ముఖము దేవదూత ముఖంవలె ప్రకాశించుట ప్రజలు చూచారు. (అపొ.కా. 6:15).

ప్రకటన 19:8లో క్రీస్తు యొక్క వధువును గూర్చిన ప్రస్తావన వున్నది

అనగా తీర్పు దినమందు అర్హులుగా ఎంచబడిన విశ్వాసులు ప్రకాశములును, నిర్మలములైన సన్నని నారబట్టలు ధరించెదరని చెప్పబడెను అనగా ప్రకాశమానమైన రూపము దూతలకు మాత్రమే కాక మనుష్యులకును కలుగును.

ప్రకాశించు రూపము కలిగి మానవుల రూపంలో ప్రత్యక్షమగుటయే కాక వేరువేరు రీతులలో సహితము దూతలు ప్రత్యక్షమైరి. పొదనడిమిని మండుచున్న జ్వాలగా మోషేకు ప్రత్యక్షమైన దూతను గూర్చి నిర్గమకాండము 3:2లో మనం చదువగలము. మరియు నిర్గమ 14:19లో ఒకవైపు వెలుగు మరొక వైపు చీకటికలుగచేయగల మేఘ స్థంభమువలె మరొక దూత ప్రత్యక్షమాయెను.

అదియుగాక ప్రత్యక్షమగుటకును లేక అదృశ్యరూపమున నుండుటకును దేవదూతలకు అవకాశమున్నది. ఒక సంధర్భమున జంతువైన గాడిద, నిలిచియున్న దూతను చూడగలిగెను, గాని మానవుడైన బిలాము అతనిని చూడలేకపోయెను. (సంఖ్యాకాండము 22:21-30)

## దూతలకు రెక్కలు గలవా?

**Angels with Wings?**

మనము నిత్యమూ చూచే, రెక్కలు కలిగిన దేవదూతల చిత్రాలు ఎలా స్పష్టించబడ్డాయని కొంత మంది ఆశ్చర్యపోతూవుంటారు. దేవుని మందిరాల్లో దేవుదూతల చిత్రాలను చిత్రించిన చిత్రకారులే ఈ రూపాన్ని స్పష్టించి వుండవచ్చు.

బైబిలులో దేవదూతలకు రెక్కలు కలిగివునట్లు ఎక్కడను చెప్పబడలేదు. దానియేలు 9:21లో అతివేగముగా ఎగురుచూవచ్చిన దేవదూత అనుమాట చదువుతాము. అంతమాత్రాన అతివేగముగా వచ్చుటకు దూతలకు రెక్కలు అవసరమని అర్థము కాదు.

అవియేకాక "కెరూబులు" అని పిలవబడి రెక్కలు కలిగిన జీవులు కలవు (వీటి వర్ణన కొరకు యెహెజ్కేలు మొదటి అధ్యాం చదవండి). అయితే ఈ కెరూబులు దేవదూతలని బైబిలు ఎచ్చటనైనను చెప్పుట లేదు. అవి కేవలము

దేవుని మహిమను ప్రత్యక్షపరచుటకు వాడబడిన చిహ్నములు మాత్రమే. కెరూబులు దేవదూతలవలె శరీరులలో ఎన్నడునూ ప్రత్యక్షం కాలేదు. మరియు సెరాపులును పరలోక జీవులు కేవలం దర్శనములలో ప్రత్యక్షమైనవి (యెషయా 6:2,6) యివి రెక్కలుగలిగిన సర్పములవలె ప్రత్యక్షమైనవి అయితే అవి సాదృశ్యపూర్వక జీవులుగా వున్నవి. అవి దేవుని మహిమను కనుపరచుచున్నవి. బైబిలు నందలి చరిత్ర పుస్తకాలలో వాటి ప్రస్తావన లేదు.

## దేవదూతల సంఖ్య:

**Numbers of Angels**

దేవదూతల సంఖ్య ఎంత? యేసు చెప్పినట్లుగా "అనేకము" అని జవాబు చెప్పవచ్చును. "ఈ సమయమున నేను నా తండ్రిని వేడుకొనలేననియు వేడుకొనిన యెడల ఆయన పండ్రెండు సేనావ్యూహములకంటే ఎక్కువ మంది దూతలను ఇప్పుడే నాకు పంపడనియు నీవనుకొనుచున్నావా?" (మత్తయి 26:53). అనగా 72,000 మంది దూతలు. అదేరీతిగా దానియేలు గ్రంథమందు.... "వేవేలకొలదీ ఆయనకు పరిచారకులుండిరి. కోట్లకొలదీ మనుష్యులు ఆయన ఎదుట నిలిచిరి" (దానియేలు 7:10) యిది పద్యకావ్యరూపములో వర్ణించబడినప్పటికి 100,000,000 దూతలు కలరని ఈ మాటలు ఋజువుపరచుట లేదు. పై వచనము కూడా అనేకులైన దూతలు కలరు అను వాక్యమును సమర్థించుచున్నది.

## దూతల యొక్క కార్యములు:

**The Activities of the Angels**

## దేవుని నామము ధరించు దూతలు:

**Angels bearing the name of God**

దేవుని వాక్యమునుండి ఏ మనుష్యుడును దేవుని చూచి యుండలేదనియు, చూడలేడనియు మనమెరుగుదుము. (1తిమోతి 6:15-16) అయినను ముగ్గురు దూతలు అబ్రాహాముకు ప్రత్యక్షమైనపుడు "యెహోవా అతనికి

కనబడెను" (ఆదికాండము 18:1) అని వ్రాయబడింది. అతని మనుమడగు యాకోబు దేవుని దూతతో పోరాడి "దేవుని ముఖా ముఖిగా చూచితిని" (ఆది. 32:30) అని చెప్పెను. అటువలెనే ప్రభువు దూత పొదనుండి మోషేతో మాటలాడినపుడు దేవుడు మాట్లాడినట్లుగా వ్రాయబడెను. "దానిని చూచుటకు అతడు ఆ తట్టు వచ్చుట, యెహోవా చూచెను". దేవుడు ఆ పొదనుండి ..... అతని పిలిచెను (నిర్గమ 3:4-2వ వచనం తో పోల్చిచూడండి).

దీని భావమేమనగా దేవుడు తన దూతల ద్వారా తన కార్యములను నెరవేర్చుననియు, వారు దేవుని వాక్కును తెలియచేయుదురనియు విశదమగుచున్నది. దేవుని అధికారముతో, దేవుని నామమున దూత మాటలాడెను గనుక "దేవుడని" పిలువబడెను. (మత్తయి 4:11 మరియు 1రాజులు 19:57లో యింకా ఉదాహరణలు గలవు).

## దూతలు సంతోషించుట:

**Angels rejoicing**

యేసు ప్రభువు దూతలను గురించి ఈ మాట ప్రకటించారు. "అటువలె మారు మనస్సు పొందు ఒక పాపి విషయమై దేవుని దూతల యెదుట సంతోషము కలుగునని మీతో చెప్పుచున్నాను" (లూకా 15:10).

పాపి మారు మనస్సు పొందునప్పుడు దూతలు సంతోషిస్తారు. మనము దేనియందైతే సంతోషిస్తామో దానిని నెరవేర్చుటకు ప్రయత్నిస్తాము గనుక దూతలు సహితము పాపి యొక్క మారు మనస్సు అను కార్యంలో మనుష్యులకు సహాయపడును.

అపొ.కా. 8:26 ఐతియొపీయుడైన నపుంసకుని కలుసుకొనుటకు ఫిలిప్పును పంపిన దూతను గురించి తెలుసుకొంటాము. ఆ వ్యక్తి పిదప బాప్తిస్మము పొందెను. అటువలె అపొ. కా. 10:3 నందు కొర్నేలి అను వ్యక్తికి, పేతురు కొరకు మనుష్యులను పంపించుమని చెప్పిన దూత యొక్క సంధర్భము కలదు. కొర్నేలి అటుతరువాత బాప్తీస్మం పొందెను.

ఒకడు యింకను జన్మింపకమునుపే దేవుని సేవకొరకు దూత అతని పిలిచిన సంధర్భాలుకలవు. యేసు జన్మింపకమునుపే మరియకు ప్రత్యక్షమైన గబ్రియేలు దూత బాప్తీస్మమిచ్చు యోహాను జన్మింపక ముందే జెకర్యాకు ప్రత్యక్షమయ్యాడు. (లూకా 1:11-20) పాత నిబంధనలో సహితం యిటువంటి సంఘటనలు సంక్షిప్తం చేయబడ్డాయి (న్యాయాధిపతులు 6:11-24 మరియు 13వ అధ్యాయం).

కొన్ని మార్లు దైవ వాక్కులను మానవులకు అందించే కార్యాన్ని దూతలు నెరవేర్చేవారు. స్తెఫను మోషేను గురించి మాట్లాడుచూ"..... సీనాయి పర్వతము మీద తనతో మాట్లాడిన దేవ దూతతోను మన పితరులతోను అరణ్యములోని సంఘమందు వుండి మనకిచ్చుటకు జీవవాక్యములను తీసికొనిన వాడితడే" (అపొ కా. 7:38 మరియు 53వ వచనము) గనుక ధర్మశాస్త్రము దేవదూత ద్వారా మోషేకు యివ్వబడెనని విశదమగుచున్నది.
దేవదూతలు భవిష్యత్ సంఘటనలను సహితము ప్రవక్తలకు బయలుపరచెడివారు. (యెహెజ్కేలు 40:3, దానియేలు 8:16, జెకర్యా 1:9 చూడుము)

అయినను దేవదూతలు పరిశుద్ధ గ్రంథమంతటిని బయలుపరచలేదు. ఎందుచేతననగా దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యమునకును, ప్రభువుచేత బోధింపబడిన సువార్తకును బేధము కనబడును (హెబ్రీ 2:2-3).

## బలము మరియు మార్గ దర్శకత్వము:

**Strength and Guidance**

పరిశుద్ధ దూతలు కొన్ని మారులు ప్రభువును అనుసరించుటకు నిర్ణయించుకొన్న వారిని బలపరచి వారికి మార్గదర్శిగా ఉన్నట్లు గుర్తించగలము. అబ్రాహాము దేవుని పట్ల విధేయత చూపినపుడు దేవదూత అతనిని ఆశీర్వదించాడు (ఆదికాండము 22:15-18) అదేవిధంగా మరొక దూత యాకోబుతో సహవాసం చేసాడు (ఆదికాండం 31:11-13) .

ఈ విధంగా ఎన్నో ఉదాహరణలు ఇవ్వవచ్చును.

## రక్షించు దూతలు:

**Saving Angels**

అవసరమైతే ప్రాణాపాయంలో వున్నవారిని దేవదూతలు రక్షించగలరు. దీనికొక మంచి ఉదాహరణ ఏమంటే పేతురు చెరసాలలో బంధింపబడి మరణ శిక్ష విధించబడే పరిస్థితుల్లో దేవదూత అతనిని బంధకాలనుండి, చెరసాలనుండి విడిపించాడు. (అపొ. కా. 12:6-11).

మరొక ఉదాహరణ: లోతును, అతని కుమార్తెలను దేవదూతలు సొదొమ నాశన సమయంలో తప్పించిన సంధర్భంలో చూడగలం.

"తెల్లవారినప్పుడు ఆ దూతలు లోతును త్వరపెట్టి - లెమ్ము ఈ ఊరి దోష శిక్షలో నశించిపోకుండా నీ భార్యను యిక్కడనున్న నీ యిద్దరు కుమార్తెలను తీసుకొని రమ్మని చెప్పిరి. అతడు తడవుచేసెను. అప్పుడు అతని మీద యెహోవా కనికరపడుట వలన ఆ మనుష్యులు అతని చేతిని, అతని భార్య చేతిని, అతని యిద్దరి కుమార్తెల చేతులను పట్టుకొని వెలుపలికి తీసుకొనివచ్చి ఆ ఊరి బయట నుంచిరి" (ఆదికాండము 19:15-16)

మరియు ప్రవక్తయైన యెహెజ్కేలు దినములలో ఒక దూతకు ఈ కార్యము అప్పగించబడినది.

"యెరూషలేమను ఆ పట్టణములో ప్రవేశించి చుట్టు తిరిగి దానిలో జరిగిన హేయకృత్యములను గూర్చి మూల్గుచు ప్రలాపించుచున్న వారి లలాటముల గురుతు వేయుమని" చెప్పబడింది ( యెహెజ్కేలు 9:4). మిగిలిన దూతలు కటాక్షమైనను కనికరమైనను లేకుండా హతముచేయవలెనని ఆజ్ఞాపించబడెను మరియు మరికొందరు దూతలు, గురుతువున్న ఏ వ్యక్తిని తాకవలదని ఆజ్ఞాపించబడినారు. గనుక మొదటి దూత, కొందరిని మిగిలిన దూతల చేతినుండి రక్షించినట్లు చూడగలము.

ఈ రెండు ఉదాహరణల ద్వారా దూతలకు ప్రజలను నాశనముచేయు కార్యములు సహితము అప్పగింపబడును.

## నాశనము చేయు దూతలు:

**Destroying Angels**

లోతు నాశనము నుండి తప్పించబడిన సంఘటనలో ఆ పట్టణమంత ఏ విధంగా దూతలు నాశనం చేసారో మనము గ్రహించగలం. ఆదికాండము 19:13 దూతలు నాశనము చేయగలరని స్పష్టంగా వ్రాయబడింది. అయితే 24వ వచనంలో దేవుడే ఆ పట్టణాన్ని నాశనం చేసాడని వ్రాయబడింది. గనుక దేవుడు తన దూతల ద్వారా ఈ పట్టణమును నాశనము చేసాడని మనము గ్రహించగలము.

ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తు దాస్యం నుండి విడిపించబడినప్పుడు ఒక దూత లేక దూతల సమూహము ఐగుప్తు రాజు ప్రజలను పంపడానికి అంగీకరించేవరకూ ఐగుప్తీయులను తెగుళ్ళలో మొత్తినట్లుగా తెలియును.

"ఆయన ఉపద్రవము కలుగజేయు దూతల సేనగా తన కోపాగ్నిని ఉగ్రతను మహోగ్రతను, శ్రమను వారి మీద విడిచెను" (కీర్తన 78:49).

కొన్ని ప్రాచీన బైబిలు ప్రచురణలో ఈ దూతలను గూర్చి కీడును జరిగించు "సమూహము" అని వ్రాయబడింది. యిది అచ్చమైన తర్జుమా, ఈ దూతలు చెడ్డవారు కాదు గాని నాశనము కలుగచేసినందున మాత్రమే ఇలాగున పిలువబడినారు. ఈ దూతలు నైతికంగా చెడ్డవారు కాదు. గాని దేవుని చిత్తాన్ని నెరవేర్చు దేవుని దాసులై యున్నారు.

"అయితే దూత యెరూషలేము పైని హస్తము చాపి నాశనము చేయబోయినప్పుడు యెహోవా ఆ కీడును గూర్చి సంతాపమొంది - అంతే చాలును. నీ చెయ్యి తీయుమని జనులను నాశనము చేయు దూతకు ఆజ్ఞ యిచ్చెను" 2సమూయేలు 24:16. తరువాత జరిగిన మరియొక సంఘటనలో యెరూషలేము అన్యరాజు చేత ముట్టడివేయబడినప్పుడు

"ఆ రాత్రియే దేవుని దూత బయలుదేరి అష్షూరు వారిదండు పేటలో జొచ్చి లక్షయెనుబదియైదు వేలమందిని హతము చేసెను" (2రాజులు 19:35) అని వ్రాయబడింది.

## మంచి దూతలు మరియు కీడును కలుగజేయు దూతలు:

### Good angels and Bad angels?

"నాశన దూతలు" మరియు "రక్షించు దూతలు" అని రెండు వేరు వేరు వర్గములకు చెందినవారు కారు, కాని వారందరును ఒక్కటే. దేవుడు ఏ కార్యమును చేయవలెనని ఆజ్ఞాపించునో అదే కార్యమును వారు చేయుదురు. వారి కార్యములు దేవుని ఆజ్ఞ మీద ఆదారపడియుండును. ఆ కార్యము ఏదైనను కావచ్చును. ఐగుప్తీయులను నాశనము చేసిన దూతలే, ఇశ్రాయేలీయులకు "రక్షించు దూతలుగా" వ్యవహరించిరి. ప్రకటన 21:9వ వచనములో ఇదే విషయమును చూడగలము. ఈ వచనములో, తెగుళ్లతో నిండియున్న పాత్రను కలిగియున్న దూతకు (ఇదే దూత మనుష్యులను హతమార్చినట్లు 16వ అధ్యాయములో కనవడుచున్నది). క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తె అనగా సంఘమును ఆయనకు అప్పగించుటకు ఎన్నుకొనబడినట్లుగా కనబడుచున్నది. ఆ దూతకు ఇవ్వబడినటువంటి పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది.

"దుష్ట దూతలు" మరియు " పడద్రోయబడిన దూతలను" గూర్చి ఎన్నో కథలు, పురాణాలు కలవు. కాని బైబిల్లో మాత్రము, "దుష్ట దూతలు", ఉన్నట్లు ఎచ్చటనైనను వ్రాయబడలేదు. "వీరందరు (దూతలు) రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా? (హెబ్రీ 1:14).

## దేవుడు వెలుగును మరియు చీకటిని కలుగజేయును:

### God makes light and darkness

ఈ విషయము, చాలా మంది పాఠకులను ఆశ్చర్యపరచును, ఎందుకనగా - పడద్రోయబడిన దూతలను గూర్చిన కథలు చాలా ప్రఖ్యాతి చెందినవి. కాని బైబిలు మాత్రము ఇలాంటి కల్పిత కథలకు చోటుఇవ్వదు. ఎందుకనగా దూతలు దేవునికి ఎదురు తిరిగినట్టయితే, అప్పుడు బైబిలు బోధనల ప్రకారము దేవుడు సర్వాధికారి కానేరడు.

సమస్తమునకు కారణము తనే అని దేవుడు స్వయంగా ప్రకటించుచున్నాడు నేను వెలుగును సృజించువాడను. అంధకారమును కలుగజేయువాడను. సమాధానకర్తను కీడును కలుగజేయువాడను నేనే. యెహోవా అను నేనే వీటినన్నిటిని కలుగజేయువాడను" (యెషయా 45:7). ఐగుప్తు మీదికి దేవుడు పంపిన "దుష్ట దూతలు" అనగా కీడును కలుగజేయు దూతలు అని అర్థము, కాని ఆ దూతలు దుష్టత్వమునకు లోనయినవారని కాదు. యోబు గ్రంథములోని ముగింపు అధ్యాయములో ఈ "కీడు" అను పదము వాడబడినట్టుగా కనబడుచున్నది. "యెహోవా అతని మీదికి సమస్త బాధను రప్పించెను" (యోబు 42:11).

యోబు సమస్త బాధను అనుభవించినప్పుడు "దుష్ట దూతలు" ఈ విధంగా చేసెనని యోబు వారిని నిందించెనా? లేదు. అతడు ఆ విధంగా చేయలేదు, కాని కీడును దేవుని యొద్దనుండి కలుగునని అతడు గుర్తించెను (యోబు 2:10).

## తీర్పు సమయమందు దూతలు:

**Angels at the Judgement**

అయితే, దూతలు, రక్షించుటకు మరియు నాశనము చేయుటకు ఉపయోగించబడినట్లయితే, అప్పుడు అంత్యదినములో తీర్పు సమయమందు, వారు చాలా ప్రాముఖ్యమైన పాత్రను వహింతురు.

యేసు ప్రభువు ఇదే విషయమును తెలియచేసెను. "మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశము యొక్క ఈ చివరనుండి ఆ చివరవరకు నలుదిక్కులనుండి ఆయన ఏర్పరచుకొని వారిని పోగు చేతురు" (మత్తయి. 24:31).

ఎవరైతే అర్హులని ఎంచబడుదురో వారిని గూర్చి ఈ వాక్యము చెప్పుచున్నది. మరియొక వచనము ఈ విధంగా చెప్పుచున్నది.

"మనుష్యకుమారుడు తన దూతలను పంపును; వారాయన రాజ్యములో నుండి ఆటంకములగు సకలమైన వాటిని దుర్నీతి పరులను సమకూర్చి, అగ్నిగుండములో పడవేయుదురు" (మత్తయి 13:41)

దుష్టులను నాశనము చేయుటలో, దూతలు ఒక ముఖ్యమైన పాత్ర వహించుదురని ఈ వాక్యము తెలియజేయుచున్నది. యేసుతో పాటు తీర్పు సమయమందు దూతలు ఉందురని ఇతర వచనములు తెలియజేయుచున్నవి.

చివరిగా, తీర్పు సమయమందు అర్హులుగా ఎంచబడిన వారితోపాటు దూతలు దేవుని స్తుతించెదరు.

"యెహోవాను స్తుతించుడి, ఆకాశవాసులారా, యెహోవాను స్తుతించుడి. ఉన్నత స్థలముల నివాసులారా, ఆయనను స్తుతించుడి. ఆయన దూతలారా, మీరందరు ఆయనను స్తుతించుడి. ఆయన సైన్యములారా, మీరందరు ఆయనను స్తుతించుడి". (కీర్తన 148:1-2).

మరియు,

"ఆమేన్; యుగయుగములవరకు మా దేవునికి స్తోత్రమును, మహిమయు జ్ఞానమును, కృతజ్ఞతాస్తుతియు, ఘనతయు, శక్తియు బలమును కలుగును గాకని చెప్పుచు దేవునికి నమస్కారము చేసిరి. ఆమేన్" (ప్రకటన 7:12).

## దూతలమాదిరిగా:

**Like the Angels**

దేవుని చేత రక్షింపబడినవారు మరియు దూతలు కలసి దేవుని స్తుతించుట అంత విచిత్రమైన విషయము కాదు, ఎందుకనగా తీర్పు పిమ్మట, దేవునిచే అర్హులుగా ఎంచబడిన వారు "దూతలవలె" ఉందురు.

అందుకు యేసు - "ఈ లోకపు జనులు పెండ్లి చేసికొందురు, పెండ్లికియ్యబడుదురుగాని పరమున మృతుల పునరుత్థానమున (అనగా ఆయన

రాజ్య సమయంలో) పొందుటకు యోగ్యులని యెంచబడినవారు పెండ్లి చేసికొనరు, పెండ్లికియ్యబడరు. వారు పునరుత్థానములో పాలివారైయుండి, దేవదూత సమానులును దేవుని కుమారులునై యుందురు గనుక వారికను చావనేరరు" (లూకా 20:34-36).

విశ్వాసులు మృతులలో నుండి లేచినప్పుడు, దేవ దూతలవలె ఉందురని ఈ వచనములు తెలియజేయుచున్నవి.

ఇప్పుడు దూతల గూర్చి మరియొక విషయమును తెలుసుకుందాము. దూతలు పెండ్లిచేసుకొనరు. పెండ్లికివ్వబడరు. దూతలు మరణించని యెడల, అప్పుడు వారు పాపమునకు లోనయినవారు కాదు, ఎందుకనగా మరణము, పాపము వలన కలుగును. (రోమా 6:23)

## వ్యక్తిగత దూతలు?

### Personal Angels?

వ్యక్తిగతంగా, దూతలు ఉందురా? అని ప్రశ్నించుటకు ఇది అనుకూలమైన సమయము. దురదృష్టవశాత్తు, బైబిలు అంత స్పష్టముగా ఈ విషయమును తెలియచేయుట లేదు, కాని ఆ విధంగా ఉండునని కనబడుచున్నది. దానికి ఋజువు ఈ క్రింద ఇవ్వబడిన ఉదాహరణములు.

1. ఆదికాండము 48:16వ వచనములో ఒక దూత తన జీవితాంతము వరకు తోడుగా ఉండెనని యాకోబు గుర్తించెను. "సమస్తమైన కీడులలో నుండి నన్ను తప్పించిన దూత ....."

2. మొదటి విశ్వాసులు, వ్యక్తిగత దూతలు ఉందురని నమ్మినట్లుగా కనబడుచున్నది.

పేతురు చెరసాలనుండి తప్పించుకొని వచ్చినప్పుడు, ఇతర శిష్యులు అతనిని చూచి, పేతురు యొక్క దూత అని అనుకొనిరి. "వారు అతని దూత" అనిరి (అపో. 12:15).

3. చివరిగా, యేసు ప్రభువు చిన్న పిల్లల గూర్చి మాటలాడినప్పుడు, పరలోకమందున్న వారి దూతల గూర్చి మాటలాడెను. (మత్తయి 18:10).

గనుక పైన ఇవ్వబడిన ఉదాహరణ వచనములను బట్టి, ప్రతి ఒక్కరిని కాపాడుటకు వ్యక్తిగతంగా దూతలు ఏర్పర్చబడిరని అనుకొనవచ్చును.

దూతలు మనలను కాపాడునని మనము ధైర్యముగా ఉండవచ్చును. "యెహోవాయందు భయభక్తులుగలవారిచుట్టు ఆయన దూత కావలియుండి వారిని రక్షించును" (కీర్తన 34:7)

## ముగింపు:

## Conclusion

మనము దేవదూతల గూర్చి తెలిసికొని యున్నాము గనుక చివరిగా మనలను మనము పరిశీలించుకొనవచ్చును.

"రక్షణయను స్వాస్థ్యము పొందబోవు వారికి పరిచారము చేయుటకై ప్రతియొక్క దూత పంపబడెనని" మనము తెలిసికొనియున్నాము.

అయితే మన విషయమేమిటి?

"సహదాసుడనని" యోహానుతోను మరియు విశ్వాసులందరితోను, దేవదూత తనను గూర్చి చెప్పుకొనుట చూచియున్నాము. దేవదూతలు దేవుని పరిచారము ఏవిధంగా చేయుదురో నేర్చుకున్నాము. గనుక మనమును ఆ విధంగా చేయుటకు ప్రయత్నించవలెను.

"నీ దేవుడైన ప్రభువునకు మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను" అని యేసు ప్రభువు చెప్పెను. (లూకా 4:8)

ఇప్పుడు నమ్మశక్యముగా కనబడనప్పటికిని, ఆ దినమున, క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు "దేవదూతలవలె" మనమును చేయబడుదుము.

## ప్రశ్నలు:

## Questions:

1. ఎంతమంది దేవదూతలు కలరు?
2. దేవదూతలు ఏవిధంగా ఉందురు లేదా కనబడుదురు?
3. కెరూబులు అనగా నేమి?
4. దూతలు కొన్ని సందర్భాంలో "ప్రభువుగా" సంభోధింపబడుటకు కారణమేమి?
5. ఎవరినైనను రక్షించుటలో సహాయపడిన దూత ఉదాహరణ ఇమ్ము.
6. నాశనము చేయుటకు ఉపయోగింపబడిన దూతను తెలుపుము.
7. మంచి దూతలు మరియు చెడుదూతలు కలరా?
8. దూతలు వివాహమాడవచ్చునా?
9. దూతలు పాపము చేయుదురా?
10. తీర్పు సమయమందు దూతలు ఏమి చేయుదురు?

(పడద్రోయబడిన దూతల గూర్చి మరియు సాతాను గూర్చి మీకు ప్రశ్నలు ఉన్నట్లయితే, "అపవాది" మరియు"పాపము చేసిన దూతలు" అను పత్రికల కొరకు మా చిరునామాకు వ్రాయండి. మీకు ఆ పత్రికలు ఉచితంగా పంపబడును).